

అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘాల నేతలు

గ్రేటర్‌లో కల్లు కాంపౌండ్ల మూసివేతకు కుట్ర

● తెలంగాణ గౌడ సంఘాల నేతలు

పంజాగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లో కల్లు గీత వృత్తి, కాంపౌండ్లను మూసివేతకు కుట్ర జరుగుతోందని తెలంగాణ గౌడ సంఘాల నేతలు ఆరోపించారు. గ్రామానికో మద్యం దుకాణాన్ని తెరవాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి, కల్లు దుకాణాల సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ సమావేశంలో మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ఈ నెల 18న ఆయన జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అనధికారికంగా మూసేసిన కల్లు దుకాణాలను 10 రోజుల్లో తెరిపించాలని, లేదంటే ఉమ్మడి జిల్లాల్లో యాత్ర చేస్తామని అన్నారు. ఇందిరా పార్కు వద్ద వేల మందితో మహా ధర్నా, లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది.

వాటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు పరిష్కారం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలు పరిష్కారమయ్యాయి. ఆన్‌లైన్ సేవలన్నీ శుక్రవారం రాత్రి నుంచే అందుబాటులోకి వచ్చాయి. స్టేట్ డాటా సెంటర్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంతో వాటర్‌బోర్డులో ఆన్‌లైన్ సేవలు గురువారం సాయంత్రం నుంచి స్తంభించిన విషయం విదితమే. ప్రస్తుతం ఆన్‌లైన్ సేవలన్నీ పునరుద్ధరించడంతో నీటి ట్యాంకర్ల బుకింగ్, డెలివరీ, నీటిబిల్లుల చెల్లింపులు, నల్లా కనెక్షన్ల దరఖాస్తులు యథాతథంగా కొనసాగుతున్నాయి.

ఫాంహౌస్‌కు పరిమితమైన కేసీఆర్: సాయికుమార్

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రతిపక్ష నేతగా బాధ్యతలను విస్మరించిన కేసీఆర్ ఫాంహౌస్‌కు పరిమితమయ్యారని రాష్ట్రఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రతినెలా రూ. 2.75 లక్షలచొప్పున గడిచిన 18 నెలల కాలంలో రూ.49.5 లక్షలు తీసుకున్నారని పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్‌లో సాయికుమార్ విలేకరులతో మాట్లాడారు. 18 నెలల కాలంలో కేసీఆర్ ఒకే ఒక్క రోజు అసెంబ్లీ ముఖం చూశారని అన్నారు. కనీసం వచ్చే అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకైనా కేసీఆర్ హాజరై ప్రతిపక్ష నాయకునిగా పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

నీట్ పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఎంబీబీఎంఎస్, నీట్ పీజీ పరీక్షలు జరుగనున్న సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు అమలులో ఉంటాయని రాచకొండ కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 200 మీటర్ల పరిధిలో ఐదుకంటే ఎక్కువ మంది గుమిగూడటం, సమావేశాలు నిర్వహించడం చేయకూడదని తెలిపారు.

యూపీఎస్సీ పరీక్షలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ఆదివారం జరిగే యూపీఎస్సీ పరీక్షలకు గ్రేటర్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరిగే పరీక్షలు రాసే అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా సర్వీసులు నడుపుతామని తెలిపారు. బస్టాండ్లు, ముఖ్య పాయింట్లలో ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. బస్సుల సమాచారం కోసం కోఠి - 9959226160, రేతిఫైల్ బస్‌స్టేషన్ - 9959226154లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆపరేషన్ ముస్కాన్‌లో 3,853 మంది పిల్లలను రక్షించిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా సైబరాబాద్, రాచకొండ కమిషరేట్‌ల పరిధిలో 3,853 మంది పిల్లలను పోలీసులు రక్షించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1,374 మంది చిన్నారులను కాపాడారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 11 టీములుగా ఏర్పడిన అధికారులు 1,328 మంది బాలురు, 46 మంది బాలికలను కాపాడారు. రాచకొండ కమిషరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు 2,479 మంది చిన్నారులను వెట్టి నుంచి కాపాడారు. బాలలను పనుల్లో పెట్టుకున్న 530 మందిపై కేసులు నమోదు చేశారు. కాపాడిన చిన్నారుల్లో 2,353 మంది బాలురు, 126 మంది బాలికలు ఉన్నారు. చిన్నారులను వెట్టి చాకిరీ నుంచి కాపాడిన అధికారులను రాచకొండ సీపీ సుధీర్‌బాబు అభినందించారు.

అనారోగ్య పరిస్థితుల్లో విద్యార్థుల హాజరుపై కఠినంగా ఉండొద్దు

● గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీకి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల అనారోగ్య కారణాలను, అందుకు సంబంధించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకుని హాజరుశాతంపై నిర్ణయం తీసుకోవాలని ఇంజనీరింగ్ కాలేజీని హైకోర్టు ఆదేశించింది. తీవ్ర అనారోగ్యం వల్ల విద్యార్థుల హాజరు శాతం తగ్గితే కఠినంగా వ్యవహరించరాదని పేర్కొంది. తాను ఇంజినీరింగ్ మూడో సంవత్సరం (2024-25) సెకండ్ సెమిస్టర్ పరీక్షలు రాయకుండా కాలేజీ సర్క్యులర్ జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలోని గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)కి చెందిన బీటెక్ (సీఎస్‌ఈ) విద్యార్థిని కొండపర్తి మాన్విత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.శరత్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది టి.శ్రీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. పరీక్ష రుసుము వసూలు చేసిన కాలేజీ, ఆమె అనారోగ్య కారణాలను, వైద్య సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోకుండా 65 శాతం హాజరు లేదని 49 శాతమే ఉందంటూ పరీక్షలకు అనుమతించడం లేదని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఆమెకు వ్యతిరేకంగా కాలేజీ జారీ చేసిన సర్క్యులర్‌ను కొట్టివేసింది. పరీక్షలు రాసేందుకు అనుమతించాలని కాలేజీకి, ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది.



వెంకట సుబ్బారావుకు పురస్కారం ప్రదానం చేస్తున్న దత్తాత్రేయ, తదితరులు

నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీక పింగళి వెంకయ్య

చిక్కడపల్లి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీక అని హరియాణా రాష్ట్ర పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. వంశీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శనివారం త్యాగరాయగానసభలో నిర్వహించిన కార్యక్రమంలో పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా గోవిందరాజు వెంకట సుబ్బారావుకు పింగళి వెంకయ్య వంశీ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడారు. భూదాన ఉద్యమంలో మద్యపాన నిషేధం అమలు కోసం ఉద్యమించిన వెంకట సుబ్బారావు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమానికి రాష్ట్రప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కేవీ రమణాచారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పింగళి వెంకయ్య మనుమడు నరసింహం, వంశీ రామరాజు, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, సాహితీవేత్త డా.సుధాదేవి పాల్గొన్నారు.

ఆహ్లాదం పంచుతూ.. ఆరోగ్యాన్నిస్తూ..

గాయత్రీనగర్‌లో అన్ని సౌకర్యాలతో ఉన్న రాక్ గార్డెన్ పార్కు సద్వినియోగం చేసుకుంటున్న ప్రజలు



పార్కులో ఉన్న మర్రి చెట్టు



చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన టాట్-లాట్



పేరుకు తగ్గట్టుగానే పార్కులో ఉన్న పెద్ద బండరాయి

అల్లాపూర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): పొద్దంతా కుర్చీలో కూర్చుని ఉద్యోగాలు చేసుకునేవారికి తమ కాలనీలో ఓ పార్కు, అందులో మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటే ఎంత బాగుండు అని పిస్తుంది. అయితే ఇలాంటి సౌకర్యం కేవలం కొందరికి మాత్రమే ఉంది. అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రీనగర్, రాధాకృష్ణ సొసైటీల్లోని పార్కులు, ఇండోర్ స్టేడియాల్లో ఇలాంటి అవకాశం ఉంది. సుమారు 30 కాలనీలు ఉన్న అల్లాపూర్ డివిజన్‌కు కేవలం ఈ రెండు కాలనీలలోనే పార్కులు, ఇండోర్ స్టేడియాలు అందుబాటులో ఉన్నాయి. గాయత్రీనగర్‌లోని రాక్ గార్డెన్ పార్కు ఊర పిచ్చుకలు కోయిలలు, రామచిలుకలకు నెలవు. సున్నం చెరువుకు ఆనుకుని ఉన్న ఈ ఉద్యానవనంలో నిత్యం పక్షుల కిలకిలారావాలు వాకర్స్‌ను అలరిస్తాయి. కాంక్రీట్ జంగిల్గా మారిన హైటెక్ సిటీ సమీపంలో ఇలాంటి సహజ వనరు ఉండటం తమ అదృష్టమని ఇక్కడ మార్నింగ్ వాక్ కోసం వచ్చే జనం అంటున్నారు. రాక్ గార్డెన్ పార్కులో మరో ప్రత్యేకం ఇక్కడి ఫ్లోరా. అనేక రకాల చెట్లు ఈ పార్కులో ఉండగా ప్రత్యేకించి మర్రి, రావి చెట్లు ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్ర చెట్టు జమ్మి చెట్టు కూడా ఈ పార్కులో ఉండటం విశేషం.

చిన్నారులకు భలే టైంపాస్

రాక్ గార్డెన్ పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు గత ఏడాది 'టాట్-లాట్'ను ఏర్పాటు చేశారు. ఓ పక్క తలిదండ్రులు ఓపెన్ జిమ్‌లో వ్యాయామం చేసుకుంటుండగా వారి పిల్లలకు ఊయలలు, జారుడు బండ (స్లైడ్) వంటి ఆట వస్తువులు అందుబాటులో ఉండటంతో పెద్దలతో పాటు చిన్నారులు కూడా రాక్ గార్డెన్ పార్కుకు వచ్చేందుకు ఇష్టపడతారు.

పెద్దలకు ఓపెన్ జిమ్

పలు రకాల వ్యాయామ పరికరాలతో గత సంవత్సరం రాక్ గార్డెన్ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయగా, వాటిని ఉపయోగించుకుని అనేక మంది ప్రయోజనం పొందుతున్నారు. అయితే కొన్ని పరికరాలు విరిగిపోయి వ్యాయామానికి పనికిరాకుండా తయారయ్యాయి. అధికారులు దృష్టి సారించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



వ్యాయామం చేస్తున్న దృశ్యం

ఎనిమిదేళ్లుగా వస్తున్నా



రెండెకరాల విస్తీర్ణంలో ఉన్న 'రాక్ గార్డెన్' పార్కుకు 8 ఏళ్లుగా వస్తున్నా. నాటి నుంచి నేటి వరకు ఇక్కడి పరిసరాల్లో జనం 5 రెట్లు అధికమయ్యారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎక్కువగా నివసించే ఈ కాలనీలో ఉద్యోగ రీత్యా ఉండే స్ట్రెస్‌ను రిలీవ్ చేసుకునేందుకు వస్తారు. వయోధికులు తమ జనరేషన్ వారితో గడిపేందుకు వస్తుంటారు.

- కందనూరు సూరిబాబు, సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు

సిగ్నల్స్ వెలగవు.. సిబ్బంది ఉండరు..!

● ఆంజనేయనగర్ చౌరస్తాలో నిత్యం ట్రాఫిక్ జామ్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): నిత్యం రద్దీగా ఉండే మూసాపేట్ ఆంజనేయనగర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ నామ్‌కే వాస్తే అన్నట్లుగా ఉన్నాయి. అక్కడ సిగ్నల్స్ వెలగవు.. ట్రాఫిక్ సిబ్బంది ఉండరు. దీంతో మూడు కూడళ్ల చౌరస్తాలో నిత్యం ట్రాఫిక్ జాం ఏర్పడుతోంది. ఇక్కడ ఫ్లైఓవర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతిపత్రం కూడా అందజేశారు. అంతటి ప్రాముఖ్యత ఉన్న ప్రదేశంలో కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. జాతీయ రహదారి నుంచి కైత్లాపూర్, హైటెక్‌సిటీ, కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్, హఫీజ్‌పేట్‌కు వెళ్లే ప్రధాన రహదారి ఇదే. ఆంజనేయనగర్ చౌరస్తా మూడు కూడళ్ల కావడంలో నాలుగైదు నెలల క్రితం ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. అవి పనిచేస్తున్నాయా? లేదా అనేది చూసే వారే కరవయ్యారు. దుకాణాల ముందు నిలిపిన బైక్‌లు, కార్ల ఫొటోలు తీసుకొని చలాన్లు వేయడం తప్ప ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అత్యంత రద్దీగా ఉండే చౌరస్తాల్లో ఇదీ ఒకటిగా గుర్తించి కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి లభిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు.



ఆంజనేయనగర్ చౌరస్తాలో వెలగని సిగ్నల్స్

ఉపాధ్యాయులు మందలించారని విద్యార్థిని మనస్తాపం

● రోడ్డుపై వెళ్తుండగా గుర్తించి తల్లికి అప్పగించిన సీఐ

కూకట్‌పల్లి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మార్కులు తక్కువగా వస్తున్నాయని ఉపాధ్యాయులు మందలించడంతో మనస్తాపం చెందిన ఆరో తరగతి విద్యార్థిని పాఠశాల నుంచి వెళ్లిపోయిన సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. బాలానగర్ ఎస్‌హెచ్‌వో నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ చెరుకుపల్లికి చెందిన శివారెడ్డి, నాగలక్ష్మి దంపతుల కూతురు చంద్రిక(12) ఓ ప్రైవేట్ పాఠశాలలో 6వ తరగతి చదువుతుంది. పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షలో మార్కులు సరిగా రాకపోవడంతో ఉపాధ్యాయులు చిన్నారిని మందలించారు. దాంతో మనస్థాపం చెందిన చిన్నారి పాఠశాలకు వెళ్లకుండా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లిపోయింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న సీఐ నరసింహరాజు ఫుట్‌పాత్‌పై రోదిస్తున్న చిన్నారిని గమనించాడు. అక్కడికి వెళ్లి కాసేపు చిన్నారితో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. చిన్నారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అనంతరం చిన్నారికి కౌన్సెలింగ్ ఇచ్చి ప్రతి రోజూ పాఠశాలకు వెళ్లాలని, బాగా చదువుకోవాలని సూచించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి చంద్రికను తల్లిదండ్రుల వద్దకు చేర్చిన సీఐకి పలువురు అభినందనలు తెలిపారు.



చిన్నారిని తల్లి నాగలక్ష్మికి అప్పగించిన బాలానగర్ ఎస్‌హెచ్‌వో నరసింహరాజు, సిబ్బంది

దోమలు వృద్ధి చెందకుండా ప్రత్యేక చర్యలు

ఎంటమాలజీ అధికారులకు జెడ్సీ ఆదేశం

కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): దోమలు వృద్ధి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంటమాలజీ విభాగం అధికారులను కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ (జెడ్సీ) అపూర్వ చౌహాన్ ఆదేశించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సీపీఆర్ కాలనీ, కాకతీయనగర్‌లలో ఆయన శనివారం డీసీ నర్సింహతో కలిసి పర్యటించారు. దోమల నివారణకు ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బంది తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. దోమలు వృద్ధి చెందితే జనం డెంగీ, మలేరియా వంటి వ్యాధుల బారినపడే అవకాశం ఉందని, పార్కులు, అపార్ట్‌మెంట్లతో పాటు ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని ఆయా కాలనీల ప్రజలకు సూచించారు. పాఠశాలకు వెళ్తున్న ఓ విద్యార్థినిని ఆపి మీ ఇంట్లో దోమలు ఉన్నాయా?, వాటి నివారణ కోసం మీ తల్లిదండ్రులతో పాటు అధికారులెవరైనా చర్యలు తీసుకున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్సీ మాట్లాడుతూ డెంగ్యూ, ఇతర విష జ్వరాలు ప్రబలే అవకాశమున్నందున యాంటీ లార్వా ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంటమాలజీ అధికారులను ఆదేశించారు.



దోమల నివారణ గురించి ఓ విద్యార్థినిని అడిగి తెలుసుకుంటున్న జెడ్సీ అపూర్వ చౌహాన్

ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ లేక్ మార్గంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పక్కా సమాచారంతో శుక్రవారం రాత్రి 10.30 గంటల సమయంలో పోలీసులు దాడి చేసి కచ్చావా కలురామ్, శ్యామ్‌లాల్ బిష్ణోయ్, అనిల్ బిష్ణోయ్‌లను అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన వారిగా గుర్తించారు. వారి వద్ద నుంచి 1.142 కేజీల గంజాయి, 1.271 కేజీల గసగసాల పొడి, 21 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తాం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కమలాప్రసన్న వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం పీఏసీ ఛైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు సెప్టెంబరులో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి సహకారంతో కాలనీలో సీసీ రోడ్లు, కొత్త డ్రైనేజీ లైన్లు, సీసీ కెమెరాలు, సొసైటీ కార్యాలయం వంటి అభివృద్ధి పనులు పూర్తిచేసుకున్నామని కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని పనులు పూర్తిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, తిరుపతి, బండప్ప, శంకర్, వెంకటేష్, సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీతో కమలాప్రసన్న వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

కూకట్‌పల్లి డివిజన్ అస్బెస్టాస్ కాలనీకి చెందిన చెన్నూరి నవీన్‌రెడ్డి వైద్య చికిత్స ఆస్పత్రి బిల్లుల కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అతనికి మంజూరైన రూ.2.80లక్షల మంజూరు పత్రాన్ని శనివారం పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన

కూకట్‌పల్లి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులను శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్‌లు ఆవుల రవీందర్‌రెడ్డి, జూపల్లి సత్యనారాయణరావు పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి ఆలయ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గతంలోనే దేవాలయ అభివృద్ధికి రూ.11లక్షలతో బోర్, షెడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తామన్నారు.



ఆలయం వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, సత్యనారాయణరావు

ప్రయాణికుల పాట్లు..!



కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి ఆర్టీసీ బస్టాపుల్లో బస్సుల కోసం ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ఉద్యోగులు, విద్యార్థులతో పాటు కార్మికులు బస్సు వస్తే చాలు హమ్మయ్యా అంటూ ఉరుకులుపరుగులతో బస్సెక్కే ప్రయత్నం చేస్తున్నారు. వెనుక నుంచి వచ్చే వాహనాల నుంచి ప్రమాదాలు పొంచి ఉన్నా ఆర్టీసీ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదు. డిమాండ్ ఎక్కువగా ఉన్న మార్గాల్లో అరకొర సర్వీసులు నడపడం వల్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కూకట్‌పల్లి, జీడిమెట్ల, మియాపూర్ డిపోల అధికారులు సమన్వయంతో బస్సులు తిప్పితే ప్రయాణికుల ఇబ్బందులు తీర్చినవారవుతారు.

-కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి)

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 41, వంకాయ 23, బెండకాయ 50, పచ్చి మిర్చి 55, బజ్జి మిర్చి 55, కాకరకాయ 35, బీరకాయ 45, క్యాబేజీ 15, బీన్స్ 75, క్యారెట్ 41, గోబి పువ్వు 20, దొండకాయ 35, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 15, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడ దుంప 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింత పండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



ర్యాలీలో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమకుమార్ తదితరులు

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

అల్లాపూర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, వాటితో సమాజం పతనం అవుతుందని జనసేన పార్టీ కూకట్‌పల్లి నేత ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన మూసాపేట్ డివిజన్ మోతీనగర్‌లో ఏర్పాటు చేసిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వాడకం మంచిది కాదన, తమతో పాటు తమ కుటుంబ సభ్యులు అందరూ పతనం అవుతారన్నారు. కార్యక్రమంలో దుట్ట రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగి అదృశ్యం



సారంష్ తివారీ

హైదర్‌నగర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): బ్యాంకు నుంచి బయటకు వెళ్లిన ఓ ఉద్యోగి అదృశ్యమయ్యాడు. చత్తీస్‌గఢ్‌కు చెందిన సారంష్ తివారీ(28) కూకట్‌పల్లి నెక్సస్ మాల్ వద్ద ఉన్న సౌత్ ఇండియా బ్యాంకులో పనిచేస్తున్నాడు. రోజులాగే శనివాం ఉదయం బ్యాంకుకు వచ్చి 10.15 గంటలకు బయటకు వెళ్లివస్తానని మేనేజర్‌కు చెప్పి వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో బ్యాంకు సహచరులు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. అతడి స్వగ్రామానికి ఫోన్ చేసి విచారించినా ఆచూకీ లభించలేదు. బ్యాంకు మేనేజర్ దీపక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సబ్ పోస్టాఫీస్ ప్రారంభోత్సవంలో జడ్జిలు వెంకటేశ్వరరావు, పావని తదితరులు

కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో సబ్ పోస్టాఫీస్ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో సబ్ పోస్ట్ ఆఫీస్, అడ్వకేట్స్ లైబ్రరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ కార్యాలయాలను శనివారం జిల్లా 3వ, 6వ అదనపు జడ్జిలు వెంకటేశ్వరరావు, పావని ప్రారంభించారు. కోర్టులో పనిచేసే వారితో పాటు కోర్టుకు వచ్చే వారికి పోస్టల్ సేవలు ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. పోస్టల్ ఇన్సూరెన్స్, డిపాజిట్లు, సేవింగ్ ఖాతాలు ఓపెన్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ద గోవర్ధన్‌రెడ్డి, భీమయ్య, సుదర్శన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, లావణ్య, సురేష్, లత తదితరులు పాల్గొన్నారు.

బైక్ మెకానిక్ షెడ్డులో అగ్నిప్రమాదం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): బైక్ మెకానిక్ దుకాణంలో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీనగర్ బైక్ మెకానిక్ దుకాణంలో అగ్నిప్రమాదం జరిగినట్లు అందులో పనిచేసే ఉద్యోగి యజమాని జెట్టి దుర్గాప్రసాద్‌కు సమాచారం ఇచ్చాడు. వెంటనే అగ్నిమాపక శాఖకు ఫోన్ చేయడంలో ఫైరింజన్ సహాయంతో మంటలను ఆర్పారు. మూడు బైకులు కాలిపోయినట్లు బాధితుడు శనివారం కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘాల నేతలు

గ్రేటర్‌లో కల్లు కాంపౌండ్ల మూసివేతకు కుట్ర

● తెలంగాణ గౌడ సంఘాల నేతలు

పంజాగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లో కల్లు గీత వృత్తి, కాంపౌండ్ల మూసివేతకు కుట్ర జరుగుతోందని తెలంగాణ గౌడ సంఘాల నేతలు ఆరోపించారు. గ్రామానికో మద్యం దుకాణాన్ని తెరవాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి, కల్లు దుకాణాల సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ సమావేశంలో మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ఈ నెల 18న ఆయన జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అనధికారికంగా మూసేసిన కల్లు దుకాణాలను 10 రోజుల్లో తెరిపించాలని, లేదంటే ఉమ్మడి జిల్లాల్లో యాత్ర చేస్తామని అన్నారు. ఇందిరా పార్కు వద్ద వేల మందితో మహా ధర్నా, లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది.

వాటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు పరిష్కారం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలు పరిష్కారమయ్యాయి. ఆన్‌లైన్ సేవలన్నీ శుక్రవారం రాత్రి నుంచే అందుబాటులోకి వచ్చాయి. స్టేట్ డాటా సెంటర్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంతో వాటర్‌బోర్డులో ఆన్‌లైన్ సేవలు గురువారం సాయంత్రం నుంచి స్తంభించిన విషయం విదితమే. ప్రస్తుతం ఆన్‌లైన్ సేవలన్నీ పునరుద్ధరించడంతో నీటి ట్యాంకర్ల బుకింగ్, డెలివరీ, నీటిబిల్లుల చెల్లింపులు, నల్లా కనెక్షన్ల దరఖాస్తులు యథాతథంగా కొనసాగుతున్నాయి.

ఫాంహౌస్‌కు పరిమితమైన కేసీఆర్: సాయికుమార్

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రతిపక్ష నేతగా బాధ్యతలను విస్మరించిన కేసీఆర్ ఫాంహౌస్‌కు పరిమితమయ్యారని రాష్ట్రఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రతినెలా రూ. 2.75 లక్షలచొప్పున గడిచిన 18 నెలల కాలంలో రూ.49.5 లక్షలు తీసుకున్నారని పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్‌లో సాయికుమార్ విలేకరులతో మాట్లాడారు. 18 నెలల కాలంలో కేసీఆర్ ఒకే ఒక్క రోజు అసెంబ్లీ ముఖం చూశారని అన్నారు. కనీసం వచ్చే అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకైనా కేసీఆర్ హాజరై ప్రతిపక్ష నాయకునిగా పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

నీట్ పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఎంబీబీఎస్, నీట్ పీజీ పరీక్షలు జరుగనున్న సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు అమలులో ఉంటాయని రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 200 మీటర్ల పరిధిలో ఐదుకంటే ఎక్కువ మంది గుమిగూడటం, సమావేశాలు నిర్వహించడం చేయకూడదని తెలిపారు.

యూపీఎస్సీ పరీక్షలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ఆదివారం జరిగే యూపీఎస్సీ పరీక్షలకు గ్రేటర్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరిగే పరీక్షలు రాసే అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా సర్వీసులు నడుపుతామని తెలిపారు. బస్టాండ్లు, ముఖ్య పాయింట్లలో ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. బస్సుల సమాచారం కోసం కోఠి - 9959226160, రేతిఫైల్ బస్‌స్టేషన్ - 9959226154లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆపరేషన్ ముస్కాన్‌లో 3,853 మంది పిల్లలను రక్షించిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా సైబరాబాద్, రాచకొండ కమిషరేట్‌ల పరిధిలో 3,853 మంది పిల్లలను పోలీసులు రక్షించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1,374 మంది చిన్నారులను కాపాడారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 11 టీములుగా ఏర్పడిన అధికారులు 1,328 మంది బాలురు, 46 మంది బాలికలను కాపాడారు. రాచకొండ కమిషరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు 2,479 మంది చిన్నారులను వెట్టి నుంచి కాపాడారు. బాలలను పనుల్లో పెట్టుకున్న 530 మందిపై కేసులు నమోదు చేశారు. కాపాడిన చిన్నారుల్లో 2,353 మంది బాలురు, 126 మంది బాలికలు ఉన్నారు. చిన్నారులను వెట్టి చాకిరీ నుంచి కాపాడిన అధికారులను రాచకొండ సీపీ సుధీర్‌బాబు అభినందించారు.

అనారోగ్య పరిస్థితుల్లో విద్యార్థుల హాజరుపై కఠినంగా ఉండొద్దు

● గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీకి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల అనారోగ్య కారణాలను, అందుకు సంబంధించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకుని హాజరుశాతంపై నిర్ణయం తీసుకోవాలని ఇంజనీరింగ్ కాలేజీని హైకోర్టు ఆదేశించింది. తీవ్ర అనారోగ్యం వల్ల విద్యార్థుల హాజరు శాతం తగ్గితే కఠినంగా వ్యవహరించరాదని పేర్కొంది. తాను ఇంజనీరింగ్ మూడో సంవత్సరం (2024-25) సెకండ్ సెమిస్టర్ పరీక్షలు రాయకుండా కాలేజీ సర్క్యులర్ జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలోని గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)కి చెందిన బీటెక్ (సీఎస్ఈ) విద్యార్థిని కొండపర్తి మాన్విత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.శరత్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది టి.శ్రీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. పరీక్ష రుసుము వసూలు చేసిన కాలేజీ, ఆమె అనారోగ్య కారణాలను, వైద్య సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోకుండా 65 శాతం హాజరు లేదని 49 శాతమే ఉందంటూ పరీక్షలకు అనుమతించడం లేదని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఆమెకు వ్యతిరేకంగా కాలేజీ జారీ చేసిన సర్క్యులర్‌ను కొట్టివేసింది. పరీక్షలు రాసేందుకు అనుమతించాలని కాలేజీకి, ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది.



వెంకట సుబ్బారావుకు పురస్కారం ప్రదానం చేస్తున్న దత్తాత్రేయ, తదితరులు

నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీక పింగళి వెంకయ్య

చిక్కడపల్లి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీక అని హరియాణా రాష్ట్ర పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. వంశీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శనివారం త్యాగరాయగానసభలో నిర్వహించిన కార్యక్రమంలో పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా గోవిందరాజు వెంకట సుబ్బారావుకు పింగళి వెంకయ్య వంశీ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడారు. భూదాన ఉద్యమంలో మద్యపాన నిషేధం అమలు కోసం ఉద్యమించిన వెంకట సుబ్బారావు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమానికి రాష్ట్రప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కేవీ రమణాచారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పింగళి వెంకయ్య మనువడు నరసింహం, వంశీ రామరాజు, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, సాహితీవేత్త డా.సుధాదేవి పాల్గొన్నారు.

షెల్టర్ ఉన్నా నిరుపయోగమే..!

రోడ్డుపై నుంచే వెళ్లిపోతున్న బస్సులు

షెల్టర్‌లో కూర్చుంటే కనిపించని బస్ బోర్డులు

బస్సు ఎక్కాలంటే ఎండలో నిల్చోవాల్సిందే

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



ఎండలో నిల్చొని బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

చందానగర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ బస్టాపులో అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సు షెల్టర్‌లో ప్రయాణికులు నిల్చుంటే బస్సులు అక్కడికి రాకుండా రోడ్డుపైనే ఆగుతున్నాయి. ప్రయాణికులు బస్సు వద్దకు వెళ్లేలోపే అవి వెళ్లిపోతుండటంతో వారు రోడ్డుపైనే నిల్చుంటున్నారు. దీంతో ఎండకు, వానకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇక్కడి నుంచి ప్రయాణికులు పటాన్‌చెరువు, నారాయణ్‌ఖేడ్, బీదర్, సంగారెడ్డి. సదాశివపేట్, బెంగుళూరు, ముంబైలకు నిత్యం వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ప్రాంతంలో బస్సు షెల్టర్ వద్ద అధికారుల పర్యవేక్షణ లేకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



బస్టాపులో బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలి

బీహెచ్‌ఈఎల్ బస్టాపులో బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు మధ్యలో బస్సులు ఆపడం వల్ల ప్రయాణికులు రోడ్డుపైనే నిల్చోవాల్సిన పరిస్థితి ఉంది. ఎండకు, వానకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

- వెంకటేశ్వరరావు, హుడాకాలనీ

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

బీహెచ్‌ఈఎల్ బస్టాప్‌లో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న విషయం మా దృష్టికి రాలేదు. సిటీ బస్సులను బస్టాపులోనే ఆపుతున్నారు. ఒకవేళ సమస్య ఉంటే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సులు కూడా బస్టాపులోనే ఆగేలా చూస్తాం.

- మురళీధర్, హెచ్‌సీయూ డిపో మేనేజర్

అధికారులు స్పందించాలి



బస్సు షెల్టర్‌లో కూర్చుంటే బస్సులపై ఉన్న బోర్డు కనిపించడం లేదు. దీంతో ప్రయాణికులు రోడ్డుపైనే నిలబడుతున్నారు. షెల్టర్ వద్దకు బస్సులు వస్తే ఎలాంటి సమస్యా ఉండదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- జనార్ధన్, చందానగర్

ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ లేక్ మార్గంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పక్కా సమాచారంతో శుక్రవారం రాత్రి 10.30 గంటల సమయంలో పోలీసులు దాడి చేసి కచ్వావా కలురామ్, శ్యామ్‌లాల్ బిష్ణోయ్, అనిల్ బిష్ణోయ్‌లను అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన వారిగా గుర్తించారు. వారి వద్ద నుంచి 1.142 కేజీల గంజాయి, 1.271 కేజీల గసగసాల పొడి, 21 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

బ్యాంక్ ఉద్యోగి అదృశ్యం



సారంష్ తివారీ

హైదర్‌నగర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): బ్యాంకు నుంచి బయటకు వెళ్లిన ఓ ఉద్యోగి అదృశ్యమయ్యాడు. చత్తీస్‌గడ్‌కు చెందిన సారంష్ తివారీ(28) కూకట్‌పల్లి నెక్సస్ మాల్ వద్ద ఉన్న సౌత్‌ఇండియా బ్యాంకులో పనిచేస్తున్నాడు. రోజులాగే శనివాం ఉదయం బ్యాంకుకు వచ్చి 10.15 గంటలకు బయటకు వెళ్లివస్తానని మేనేజర్‌కు చెప్పి వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో బ్యాంకు సహచరులు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. అతడి స్వగ్రామానికి ఫోన్ చేసి విచారించినా ఆచూకీ లభించలేదు. బ్యాంకు మేనేజర్ దీపక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పైపులైన్ మరమ్మతుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, ఆగస్టు 2(ఆంధ్ర జ్యోతి): చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్, శాంతి నగర్ కాలనీల మధ్య గల ఎస్‌టీపీ లైన్‌లో తలెత్తిన సమస్య పరిష్కారానికై చేపడుతున్న మరమ్మతు పనులను జలమండలి అధికారుల తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పైప్‌లైన్‌లో చెత్తను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శిరీష, వర్క్ ఇన్‌స్పెక్టర్ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

హైదర్‌నగర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ అస్బెస్టాస్ కాలనీకి చెందిన చెన్నూరి నవీన్‌రెడ్డి వైద్య చికిత్స ఆస్పత్రి బిల్లుల కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అతనికి మంజూరైన రూ.2.80లక్షల మంజూరు పత్రాన్ని శనివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తిచేస్తాం

కమలాప్రసన్న వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు సెప్టెంబరులో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి సహకారంతో కాలనీలో సీసీ రోడ్లు, కొత్త డ్రైనేజీ లైన్లు, సీసీ కెమెరాలు, సొసైటీ కార్యాలయం వంటి అభివృద్ధి పనులు పూర్తిచేసుకున్నామని కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని పనులు పూర్తిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, తిరుపతి, బండప్ప, శంకర్, వెంకటేష్, సభ్యులు పాల్గొన్నారు.



డ్రైవ్‌లో పాల్గొన్న కార్పొరేటర్ తదితరులు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య పరిరక్షణ

చందానగర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య పరిరక్షణ సాధ్యమని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో శనివారం రాజీవ్‌గృహకల్పలో శానిటేషన్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. ఇళ్లలో చెత్తను తడి, పొడిగా వేరుచేసి స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని సూచించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయొద్దని కోరారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఏసీపీ వెంకట్‌రమణ, ఎంటమాలజిస్ట్ ఏఈ తనూజ తదితరులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు నివాళి

చందానగర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య మహోన్నతమైన వ్యక్తి అని మిర్యాల రాఘవరావు ట్రస్టు డైరెక్టర్ మిర్యాల ప్రీతం అన్నారు. పింగళి వెంకయ్య 149 జయంతి వేడుకలను శనివారం చందానగర్ సరస్వతి విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రీతం ముఖ్య అతిథిగా హాజరై పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రీతం మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో జాతీయ జెండాను రూపొందించి దేశ భక్తులను ఒకే తాటిపైకి తీసుకువచ్చిన ఘనత పింగళి వెంకయ్యది అన్నారు.

ఆకట్టుకునే బోధనాంశాలకే ఆదరణ

● స్వయం ప్రభ ఔట్‌రీచ్ పోగ్రామ్‌లో హెచ్‌సీయూ వీసీ బీజేరావు



మాట్లాడుతున్న బీజేరావు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): డిజిటల్ ఎడ్యుకేషన్ ను అందించే వేదికలపై అందరినీ ఆకట్టుకునే బోధనాంశాలకే ఆదరణ ఉంటుందని హెచ్‌సీయూ ఉపకులపతి బీజేరావు అన్నారు. హెచ్‌సీయూలో శనివారం జరిగిన స్వయం ప్రభ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎన్ని వీడియోలు చేశామనేకంటే.. ఎంతమందికి అర్థమయ్యేలా రూపొందించామన్నది ఎంతో ముఖ్యమన్నారు. డిజిటల్ ఎడ్యుకేషన్‌ను గ్రామీణ ప్రాంతాలకు మరింత చేరువ చేసేలా టీచర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆచార్యుడు డాక్టర్ బి.రాజశేఖర్ మాట్లాడుతూ.. డిజిటల్ ఎడ్యుకేషన్‌పై ప్రభుత్వం అధికంగా నిధులు వెచ్చిస్తున్నా, ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఉన్న వేదికలు ఆశించిన స్థాయిలో విద్యార్థులను ఆకట్టుకోవడం లేదన్నారు. ప్రభుత్వం పాఠ్యాంశాలతో పాటు ఉద్యోగాలు పొందేందుకు అనువైన నైపుణ్య కోర్సులను ఆన్‌లైన్‌లో అందిస్తే మేలన్నారు. ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌కు భవిష్యత్తులో మరింత ప్రాధాన్యత పెరగనుందని, ఇంటర్‌డిసిప్లినరీ, మల్టీ డిసిప్లినరీ కోర్సులను అందించాల్సిన అవసరం ఉందన్నారు. స్వయం ప్రభ చీఫ్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ అరుణ్ తంగిరాల, ఐఐటీ కాన్పూర్‌కు చెందిన ప్రొఫెసర్ సత్యకి రాయ్, జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం అయ్యర్, హెచ్‌సీయూ అధికారులు పాల్గొన్నారు.



సబ్ పోస్టాఫీస్ ప్రారంభోత్సవంలో జడ్జిలు వెంకటేశ్వరరావు, పావని తదితరులు

కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో సబ్ పోస్టాఫీస్ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో సబ్ పోస్ట్ ఆఫీస్, అడ్వకేట్స్ లైబ్రరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ కార్యాలయాలను శనివారం జిల్లా 3వ, 6వ అదనపు జడ్జిలు వెంకటేశ్వరరావు, పావని ప్రారంభించారు. కోర్టులో పనిచేసే వారితో పాటు కోర్టుకు వచ్చే వారికి పోస్టల్ సేవలు ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. పోస్టల్ ఇన్సూరెన్స్, డిపాజిట్లు, సేవింగ్ ఖాతాలు ఓపెన్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ద గోవర్ధన్‌రెడ్డి, భీమయ్య, సుదర్శన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, లావణ్య, సురేష్, లత తదితరులు పాల్గొన్నారు.

సర్కిళ్ల వారీగా విద్యుత్ లైన్ల తనిఖీలు



ఖాజాగూడలో ఎల్‌టీ విద్యుత్ లైన్లు పరిశీలిస్తున్న సైబర్‌సిటీ ఎస్‌ఈ చంద్రశేఖర్, ఏడీఈ శివప్రసాద్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు కారణమవుతున్న ఎల్‌టీ విద్యుత్ లైన్లపై దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. గ్రేటర్ జోన్ పరిధిలోని 10 సర్కిళ్ల పరిధిలో విద్యుత్ లైన్లు తనిఖీ చేయడంతో చెట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఎయిర్ బంచుడ్(ఏబీ) కేబుల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నారు. సైబర్ సిటీ సర్కిల్ ఖాజాగూడలోని సాయి ఐశ్వర్య, సాయి వైభవ్ కాలనీలో సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్‌ఈ) చంద్రశేఖర్, గచ్చిబౌలి ఏడీఈ పి.శివకృష్ణ ప్రసాద్ విద్యుత్ లైన్లు తనిఖీ చేశారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సర్కిల్‌లో ఐటీ కంపెనీలతో పాటు పెద్దసంఖ్యలో అపార్ట్‌మెంట్లు, కాలనీలు ఉన్నాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తకుండా చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు.



ఆక్రమణలు తొలగిస్తున్న సిబ్బంది

రోడ్లపై ఆక్రమణల తొలగింపు

గచ్చిబౌలి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో పలు ప్రాంతాల్లో రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నవారి షెడ్లను శనివారం అధికారులు తొలగించారు. ఉపకమిషనర్ ప్రశాంతి ఆదేశాల మేరకు పట్టణవిభాగం అధికారి వెంకటరణ ఆధ్వర్యంలో డీఎల్ఎఫ్ పరిసర ప్రాంతాల్లో రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారి దుకాణాలను తొలగించినట్లు ఏసీపీ వెంకటరణ తెలిపారు.

డీఎల్ఎఫ్ ఎదురుగా ఫుట్‌పాత్ ఆక్రమించి చిరు వ్యాపారాలు చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులు రోడ్డు ఆక్రమణలు తొలగించినట్లు పేర్కొన్నారు. గచ్చిబౌలి, ఇందిరానగర్, కొండాపూర్ ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించారు. ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ధర్నాకు తరలివెళ్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

ధర్నాకు తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు

గచ్చిబౌలి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఇందిరాపార్క్ వద్ద శనివారం బీజేపీ నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదన్నారు.

ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి నిరుద్యోగులను నిలువునా ముంచిన ఘనత కాంగ్రెస్ నాయకులకే దక్కిందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

పీజేఆర్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటన

హైదర్‌నగర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో సమస్యలపై శనివారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పాదయాత్ర చేశారు. కాలనీలో సీసీరోడ్ల నిర్మాణం, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీసీరోడ్ల నిర్మాణం కోసం ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని, పనులను ప్రారంభించాలని అధికారులను కోరారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో స్థానికులు రవి, గోపాల్, రవీందర్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

అభినందన..

కేరళలో జరిగిన ఆల్ ఇండియా క్లాసికల్ డ్యాన్స్ పోటీల్లో ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండకు చెందిన ప్రదీక్ష ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ మేరకు ప్రదీక్షను శనివారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సన్మానించి అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘాల నేతలు

గ్రేటర్‌లో కల్లు కాంపౌండ్ల మూసివేతకు కుట్ర

● తెలంగాణ గౌడ సంఘాల నేతలు

పంజాగుట్ట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లో కల్లు గీత వృత్తి, కాంపౌండ్లను మూసివేతకు కుట్ర జరుగుతోందని తెలంగాణ గౌడ సంఘాల నేతలు ఆరోపించారు. గ్రామానికో మద్యం దుకాణాన్ని తెరవాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి, కల్లు దుకాణాల సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ సమావేశంలో మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ఈ నెల 18న ఆయన జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అనధికారికంగా మూసేసిన కల్లు దుకాణాలను 10 రోజుల్లో తెరిపించాలని, లేదంటే ఉమ్మడి జిల్లాల్లో యాత్ర చేస్తామని అన్నారు. ఇందిరా పార్కు వద్ద వేల మందితో మహా ధర్నా, లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది.

వాటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు పరిష్కారం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలు పరిష్కారమయ్యాయి. ఆన్‌లైన్ సేవలన్నీ శుక్రవారం రాత్రి నుంచే అందుబాటులోకి వచ్చాయి. స్టేట్ డాటా సెంటర్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంతో వాటర్‌బోర్డులో ఆన్‌లైన్ సేవలు గురువారం సాయంత్రం నుంచి స్తంభించిన విషయం విదితమే. ప్రస్తుతం ఆన్‌లైన్ సేవలన్నీ పునరుద్ధరించడంతో నీటి ట్యాంకర్ల బుకింగ్, డెలివరీ, నీటిబిల్లుల చెల్లింపులు, నల్లా కనెక్షన్ల దరఖాస్తులు యథాతథంగా కొనసాగుతున్నాయి.

ఫాంహౌస్‌కు పరిమితమైన కేసీఆర్: సాయికుమార్

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రతిపక్ష నేతగా బాధ్యతలను విస్మరించిన కేసీఆర్ ఫాంహౌస్‌కు పరిమితమయ్యారని రాష్ట్రఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రతినెలా రూ. 2.75 లక్షలచొప్పున గడిచిన 18 నెలల కాలంలో రూ.49.5 లక్షలు తీసుకున్నారని పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్‌లో సాయికుమార్ విలేకరులతో మాట్లాడారు. 18 నెలల కాలంలో కేసీఆర్ ఒకే ఒక్క రోజు అసెంబ్లీ ముఖం చూశారని అన్నారు. కనీసం వచ్చే అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకైనా కేసీఆర్ హాజరై ప్రతిపక్ష నాయకునిగా పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

నీట్ పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఎంబీబీఎంఎస్, నీట్ పీజీ పరీక్షలు జరుగనున్న సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు అమలులో ఉంటాయని రాచకొండ కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 200 మీటర్ల పరిధిలో ఐదుకంటే ఎక్కువ మంది గుమిగూడటం, సమావేశాలు నిర్వహించడం చేయకూడదని తెలిపారు.

యూపీఎస్సీ పరీక్షలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ఆదివారం జరిగే యూపీఎస్సీ పరీక్షలకు గ్రేటర్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరిగే పరీక్షలు రాసే అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా సర్వీసులు నడుపుతామని తెలిపారు. బస్టాండ్లు, ముఖ్య పాయింట్లలో ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. బస్సుల సమాచారం కోసం కోఠి - 9959226160, రేతిఫైల్ బస్‌స్టేషన్ - 9959226154లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆపరేషన్ ముస్కాన్‌లో 3,853 మంది పిల్లలను రక్షించిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా సైబరాబాద్, రాచకొండ కమిషరేట్‌ల పరిధిలో 3,853 మంది పిల్లలను పోలీసులు రక్షించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1,374 మంది చిన్నారులను కాపాడారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 11 టీములుగా ఏర్పడిన అధికారులు 1,328 మంది బాలురు, 46 మంది బాలికలను కాపాడారు. రాచకొండ కమిషరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు 2,479 మంది చిన్నారులను వెట్టి నుంచి కాపాడారు. బాలలను పనుల్లో పెట్టుకున్న 530 మందిపై కేసులు నమోదు చేశారు. కాపాడిన చిన్నారుల్లో 2,353 మంది బాలురు, 126 మంది బాలికలు ఉన్నారు. చిన్నారులను వెట్టి చాకిరీ నుంచి కాపాడిన అధికారులను రాచకొండ సీపీ సుధీర్‌బాబు అభినందించారు.

అనారోగ్య పరిస్థితుల్లో విద్యార్థుల హాజరుపై కఠినంగా ఉండొద్దు

● గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీకి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల అనారోగ్య కారణాలను, అందుకు సంబంధించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకుని హాజరుశాతంపై నిర్ణయం తీసుకోవాలని ఇంజనీరింగ్ కాలేజీని హైకోర్టు ఆదేశించింది. తీవ్ర అనారోగ్యం వల్ల విద్యార్థుల హాజరు శాతం తగ్గితే కఠినంగా వ్యవహరించరాదని పేర్కొంది. తాను ఇంజనీరింగ్ మూడో సంవత్సరం (2024-25) సెకండ్ సెమిస్టర్ పరీక్షలు రాయకుండా కాలేజీ సర్క్యులర్ జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలోని గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)కి చెందిన బీటెక్ (సీఎస్ఈ) విద్యార్థిని కొండపర్తి మాన్విత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.శరత్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది టి.శ్రీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. పరీక్ష రుసుము వసూలు చేసిన కాలేజీ, ఆమె అనారోగ్య కారణాలను, వైద్య సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోకుండా 65 శాతం హాజరు లేదని 49 శాతమే ఉందంటూ పరీక్షలకు అనుమతించడం లేదని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఆమెకు వ్యతిరేకంగా కాలేజీ జారీ చేసిన సర్క్యులర్‌ను కొట్టివేసింది. పరీక్షలు రాసేందుకు అనుమతించాలని కాలేజీకి, ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది.



వెంకట సుబ్బారావుకు పురస్కారం ప్రదానం చేస్తున్న దత్తాత్రేయ, తదితరులు

నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీక పింగళి వెంకయ్య

చిక్కడపల్లి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీక అని హరియాణా రాష్ట్ర పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. వంశీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శనివారం త్యాగరాయగానసభలో నిర్వహించిన కార్యక్రమంలో పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా గోవిందరాజు వెంకట సుబ్బారావుకు పింగళి వెంకయ్య వంశీ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడారు. భూదాన ఉద్యమంలో మద్యపాన నిషేధం అమలు కోసం ఉద్యమించిన వెంకట సుబ్బారావు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమానికి రాష్ట్రప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కేవీ రమణాచారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పింగళి వెంకయ్య మనువడు నరసింహం, వంశీ రామరాజు, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, సాహితీవేత్త డా.సుధాదేవి పాల్గొన్నారు.

స్నేహమేరా జీవితం!



కష్టసుఖాల్లో తోడుగా ఉండేది మిత్రులే

నేడు ఫ్రెండ్‌షిప్ డే



కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : స్నేహం మన జీవితంలో మరిచిపోలేని ఓ గొప్ప అనుభూతి. ప్రపంచంలో ఏ బంధానికీ లేనంత స్వచ్ఛత స్నేహానికి ఉందనడంలో సందేహం లేదు. కుల, మత, ఆడా మగ, భాష, ప్రాంతం అనే తేడా లేకుండా ఇద్దరు వ్యక్తుల మధ్య చిగురించే అందమైన భావన స్నేహం. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కనబర్చే ప్రేమ, ఆప్యాయతల కన్నా స్నేహానికి ప్రత్యేక స్థానముంది. స్నేహితులు మనం కష్టాల్లో ఉంటే తోడుగా నిలబడతారు, సంతోషాల్లో పాలు పంచుకోవడంతో పాటు మనం కోరుకున్నది సాధించేందుకు స్వార్థం లేకుండా ప్రోత్సహిస్తారు. ఒక మంచి స్నేహితుడు దొరకడం జీవితంలో మరిచిపోలేని పెద్ద అదృష్టం. ఈ గొప్ప బంధాన్ని గౌరవించుకోవడానికి, స్నేహితుల మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకునేందుకు ప్రతీ సంవత్సరం ఆగస్టు నెల మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటారు.

- ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు తెలుపుకునేందుకు గతంలో గ్రీటింగ్ కార్డులు ఇచ్చేవారు. మారిన ట్రెండ్‌కు అనుగుణంగా ప్రస్తుతం ఫ్రెండ్‌షిప్ బ్యాండులు ఇవ్వడం, ఫ్రెండ్‌షిప్ అనే ట్యాగ్‌తో కూడిన చేతి గడియారాలు, ఇతర విలువైన వస్తువులను బహూకరిస్తున్నారు. నేడు స్నేహితుల దినోత్సవం కావునా ఇలాంటి వస్తువులన్నీ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.
- యువత, పెద్ద, చిన్న అనే తారతమ్యాలు లేకుండా గ్రీటింగ్ కార్డులు, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు, ఉంగరాలు, ఇతర బహుమతులను ఇచ్చి పుచ్చుకుంటారు. ఉద్యోగం, వ్యాపారం, ఇతర పనుల నిమిత్తం దూర ప్రాంతాల్లో ఉండే స్నేహితులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలుపుకుంటారు. కొందరు ఆగస్టు మొదటి ఆదివారంనాడు ఒకచోట కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా విందు చేసుకుంటారు.



ధర్నాలో పాల్గొన్న దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు

ధర్నాకు తరలిన బీజేపీ నాయకులు

దుండిగల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ బీసీ మోర్చా ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద శనివారం నిర్వహించిన ధర్నాకు దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కేంద్రం లో నరేంద్రమోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన బీసీ కమిషన్ ను ఏర్పాటు చేయగా, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కోటాకు గండి కొట్టి, ముస్లింలకు పంచడం అన్యాయమన్నారు. ధర్నాకు వెళ్లిన వారిలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విఘ్నేశ్వరచారి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి భానుగౌడ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, అతీష్ బాబు, విష్ణు, గణేష్ ఉన్నారు.

దోమలు వృద్ధి చెందకుండా ప్రత్యేక చర్యలు

●ఎంటమాలజీ అధికారులకు జెడ్సీ ఆదేశం

కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): దోమలు వృద్ధి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంటమాలజీ విభాగం అధికారులను కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ (జెడ్సీ) అపూర్వ చౌహాన్ ఆదేశించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సీపీఆర్ కాలనీ, కాకతీయనగర్‌లలో ఆయన శనివారం డీసీ నర్సింహతో కలిసి పర్యటించారు. దోమల నివారణకు ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బంది తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. దోమలు వృద్ధి చెందితే జనం డెంగీ, మలేరియా వంటి వ్యాధుల బారినపడే అవకాశం ఉందని, పార్కులు, అపార్ట్‌మెంట్లతో పాటు ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని ఆయా కాలనీల ప్రజలకు సూచించారు. పాఠశాలకు వెళ్తున్న ఓ విద్యార్థినిని ఆపి మీ ఇంట్లో దోమలు ఉన్నాయా?, వాటి నివారణ కోసం మీ తల్లిదండ్రులతో పాటు అధికారులెవరైనా చర్యలు తీసుకున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.



దోమల నివారణ గురించి ఓ విద్యార్థినిని అడిగి తెలుసుకుంటున్న జెడ్సీ అపూర్వ చౌహాన్

ఈ సందర్భంగా జెడ్సీ మాట్లాడుతూ డెంగ్యూ, ఇతర విష జ్వరాలు ప్రబలే అవకాశమున్నందున యాంటీ లార్వా ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంటమాలజీ అధికారులను ఆదేశించారు.



లబ్ధిదారులకు ఎల్ఓసీలను అందజేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ

పేదల పాలిట సంజీవని సీఎంఆర్ఎఫ్

●కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

షాపూర్‌నగర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలపాలిట సంజీవని అని కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. సూరారం డివిజన్ నెహ్రూనగర్‌కు చెందిన మహ్మద్ ఉజైర్, సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన మహేష్‌కుమార్ పట్నాయక్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మహ్మద్ ఉజైర్‌కు 2 లక్షలు, మహేష్‌కుమార్ పట్నాయక్‌కు లక్ష రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేయించారు. సీఎంఆర్ మంజూరు ఎల్ఓసీ పత్రాలను శనివారం స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సిద్దిక్, ప్రభుదాస్, రవి పాల్గొన్నారు.



కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసిన సుప్ర ఎవెన్యూ వాసులు

'మౌలిక సదుపాయాలు కల్పించండి'

దుండిగల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట గ్రామ పరిధిలోని ఆర్ఎన్‌జీ సుప్ర ఎవెన్యూ వాసులు తమ కాలనీలో మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని, తమ కాలనీ అభివృద్ధికి సహక రించాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసి కోరారు. వెంటనే ఆయన మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి ఆర్ఎన్‌జీ సుప్ర ఎవెన్యూ మాట్లాడి కాలనీవాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

'ఉస్మాన్‌కుంట ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలపై చర్యలు తీసుకోండి'

దుండిగల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్‌లో గల ఎండీ ఉస్మాన్‌కుంటలో ప్రణీత్ గ్రోవ్ కన్‌స్ట్రక్షన్స్ వారు ఎఫ్‌టీఎల్ బఫర్‌జోన్‌ను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని నిజాంపేట కార్పొరేషన్ బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్, మల్లంపేట నాయకుడు ఎంబరి ఆంజనేయులు స్థానికులతో కలిసి దుండిగల్ మండల తహసీల్దార్ మతిన్‌కు శనివారం వినతిపత్రం సమర్పించారు.



గాజులరామారం గ్రామ చౌరస్తాను ఇటీవల విస్తరించిన దృశ్యం

రోడ్డు విస్తరించారు.. సిగ్నల్స్ ఏర్పాటు మరిచారు

గాజులరామారం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : చౌరస్తాలో సిగ్నల్ ఏర్పాటు చేస్తామని అధికారులు ఏళ్ల తరబడి కాలయాపన చేస్తున్నారు. ట్రాక్‌జామ్ వల్ల గాజులరామారం గ్రామ చౌరస్తాలోని రోడ్డుపై వాహనదారులు గంటల కొద్దీ వేచి చూడాల్సి వస్తోంది. చౌరస్తా చిన్నగా ఉండడం , వాహనదారులు తాకిడి అధికంగా ఉండటం వల్ల ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జామ్ అవుతుంది. అధికారులు రోడ్లను విస్తరించి సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అన్నట్టుగానే చిత్తారమ్మ గుడి నుంచి గాజులరామారం చౌరస్తా, రాంకీ అపార్టుమెంట్ నుంచి గాజులరామారం చౌరస్తా, ఇటు గాజులరామారం నుంచి దేవేందర్‌నగర్‌కు వెళ్లే రోడ్లలో కొంత భాగం విస్తరించారు. అయితే, ఇప్పటి వరకు సిగ్నల్స్ ఏర్పాటు చేయకపోవడంతో చౌరస్తాలో ద్విచక్ర వాహనదారులు ఇష్టాను సారంగా ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గువుతున్నారని, వెంటనే సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని స్థానికులు చెప్తున్నారు.



'ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయండి'

షాపూర్‌నగర్ ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వివేకానంద్‌ను ఆసుపత్రి వైద్యాధికారి నవనీత, సిబ్బంది కోరారు. శనివారం వారు ఎమ్మెల్యేను పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆస్పత్రిలో ఫర్నిచర్, మరుగుదొడ్లు, ఇతర సదుపాయలు అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందజేశారు.

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) :



జీడిమెట్ల పోలీసులకు శిక్షణ ఇస్తున్న డాక్టర్ మల్లికార్జునరావు

వ్యక్తిత్వ వికాసంపై పోలీసులకు శిక్షణ

జీడిమెట్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): పోలీ స్ సిబ్బందికి స్కిల్ డెవలప్‌మెట్ కార్యక్రమంలో భాగంగా శనివారం బాలానగర్ డీసీపీ కార్యాలయంలో జీడిమెట్ల పోలీసు స్టేషన్ సిబ్బందికి వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ చేతిరాత నిపుణుడు డాక్టర్ వై.మల్లికార్జునరావు ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి నుంచి హోంగార్డు వరకు చేతిరాతను ఎలా అభివృద్ధి చేసుకోవాలి, దాని ద్వారా ఇన్వెస్టిగేషన్ డ్రాఫ్టింగ్ స్కిల్స్ ఎలా మెరుగుపర్చుకోవాలనే అంశాలను వివరించారు. సైబరాబాద్ సీపీ అవినాష్‌మహంతి ఆదేశాల మేరకు బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ తెలిపారు. రానున్న కాలంలో హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు కేసుల విచారణాధికారులుగా ఉండనున్నారని, ఈ నేపథ్యంలోనే ఈ కా ర్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరూ నైపు ణ్యం పెంచుకోవడానికి ఈ శిక్షణ దోహదపడుతుందని మల్లికార్జునరావు అన్నారు.

ఘనంగా 'ఫ్రెషర్స్ డే' వేడుకలు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ ఆంథోని జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఏఎంఆర్ గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా పేట్‌బషీరాబాద్ సీఐవిజయ్‌వర్ధన్,ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డిలు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ విజయ్‌వర్ధన్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల కరస్పాండెంట్ ఎస్పీ సుందరరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాపూనగర్ రోడ్ నంబర్ 4లో పేరుకుపోయిన ఇసుక

రోడ్లపై ఇసుక.. ప్రమాదాల బారిన వాహనదారులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వరద నీటితో పాటు వచ్చిన ఇసుక రోడ్లపై పేరుకుపోయింది. ఇసుక వల్ల ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కింద పడిపోతున్నారని స్థానికులు చెప్తున్నారు. ప్రధానంగా బాపూనగర్, పద్మానగర్ ఫేజ్-2ల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. రోడ్లను శుభ్రం చేయించాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్లే ఇలా ఇసుక దర్శనమిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత విభాగం ఉన్నతాధికారులు స్పందించి రోడ్లపై పేరుకుపోయిన ఇసుకను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రభుత్వ జూనియర్ కాలేజీ ముందు నిరసన తెలియజేస్తున్న యూఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ కళాశాలల్లో షిఫ్ట్ విధానాన్ని రద్దు చేయాలి: యూఎస్ఎఫ్ఐ

షాపూర్‌నగర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో షిఫ్ట్ విధానాన్ని రద్దు చేసి, రెగ్యులర్ పద్ధతిలో తరగతులు నిర్వహించాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్, కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ కోరారు. ఈ మేరకు శనివారం కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, విదార్థుల సంఖ్యకు సరిపడా లెక్చరర్స్‌ను నియమించాలన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. కళాశాలల్లో షిఫ్ట్ విధానాన్ని రద్దుచేసి పూర్తిస్థాయిలో తరగతులు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో గత 10 ఏళ్ల నుంచి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు రూ.72కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే ఐక్యంగా పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి, గణేష్, సాయి స్వప్న తదితులు పాల్గొన్నారు.

ఆర్టీఏ ఆఫీస్‌లో చోటులేక!



జిల్లా పరిధిలోని అంబులెన్స్‌లు ఫిట్‌నెస్ కోసం శనివారం పేట్‌బషీరాబాద్‌లోని మేడ్చల్ జిల్లా ఆర్టీఏ కార్యాలయానికి వచ్చాయి. ఫిట్‌నెస్, రిజిస్ట్రేషన్ తదితర పనుల నిమిత్తం వచ్చిన వాహనాలతో ఆర్టీఏ కార్యాలయ ఆవరణ నిండిపోవడంతో లోపల పార్కింగ్ చేసేందుకు చోటు లేక పది అంబులెన్స్‌లను ఇలా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లే రహదారిలో చెట్ల కింద నిలిపారు.

-పేట్‌బషీరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి):

విద్యుదాఘాతంలో రెండు గేదెల మృతి



చనిపోయిన గేదెలు

గాజులరామారం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ షాక్ తగిలి రెండు గేదెలు మృతి చెందాయి. గాజులరామారం గ్రామానికి చెందిన శ్రీధర్‌రెడ్డి రోజూ మాదిరిగానే శనివారం తన గేదెలను మేత కోసం బతుకమ్మబండలోని పెద్దమ్మగుడి గుట్టల వైపు తోలుకెళ్లాడు. చెట్ల మధ్యలో కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు కాళ్లకు తగలడంతో రెండు గేదెలు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే తన గేదెలు చనిపోయాయని శ్రీధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో కూడా ఇక్కడ ఇలాంటి ఘటనలు జరిగాయని స్థానికులు తెలిపారు.